# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 17 నవంబరు, 2024 | పేజీలు :7


## ఖానాపూర్ పట్టణంలో దొంగతనం..



**ప్రజాపక్షం/ఖానాపూర్:** ఖానాపూర్ పట్టణం రాజీవ్ నగర్ లో ఉన ముక్కెర రాజేశ్వర్ గౌడ్ ఇంట్లో శుక్రవారం రోజు రాత్రి గుర్తు తెలియన దొంగలు ఇంటి తాళంను పలగొట్టి ఇంట్లోకి చొరబడి ఇంట్లో ఉన్న పర్సు అందులో ఉన్న నగదు రూపాయలు 10000 రూపాయలు దొంగలించారు. అదే కాలనీలోనే ఉన్న కొల్లురి రాజు, కమటం రవీందర్, రాపెల్లి రవి ఇండ్లలో దొంగతనానికి ప్రయత్నించారు. కానీ వారి ఇండ్లలో ఎటువంటి వస్తువులు, నగదు దొంగలించబడలేదు. ఈ విషయమై రాజేశ్వర్ గౌడ్ ఫిర్యాదు చేయగా ఖానాపూర్ ఎస్సై జి.రాహుల్ గైక్వాడ్ నేరస్థలాన్ని చూసి క్లూస్ టీం ని పిలిపించి పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎవరైనా అనుమానితులు కనిపిస్తే ప్రజలు పోలీస్లకి వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# విజ్ఞాన సందర్శనలతో విద్యార్థులకు మేలు



కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** విజ్ఞాన సందర్శనలు విద్యార్థులకు మేలు చేస్తాయని, కొత్త అంశాలను ఆలోచించడం నేర్చుకోవడం పట్ల పిల్లల ఆసక్తి పెరుగుతుందని  జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష  అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష  పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ను సందర్శించి విజ్ఞాన సందర్శనకు వెళ్లిన పిల్లలతో ముచ్చటించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష టీ హబ్, టీ వర్క్స్ లను సందర్శించిన పిల్లలతో వారి అనుభవాలను, నేర్చుకున్న నూతన విషయాలను అడిగి తెలుసుకున్నారు. విజ్ఞాన సందర్శన తమలో నూతన ఆవిష్కరణలు చేయాలని కోరికను పెంచిందని విద్యార్థులు తెలియజేశారు. విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందిస్తూ భవిష్యత్తులోనూ మరిన్ని విజ్ఞాన సందర్శనలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, వీటిని పూర్తిస్థాయిలో ఉపయోగించుకుంటూ పరిజ్ఞానాన్ని విద్యార్థులు పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు కే.సురేంద్ర ప్రసాద్, టీచర్లు లక్ష్మణ్ ,మంజుల రవి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# దైనందిన జీవితంలో క్రీడలను భాగం చేసుకోవాలి

కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** ప్రతిఒక్కరూ తమ దైనందిన జీవితంలో క్రీడలను భాగంగా మలుచుకోవాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు సూచించారు. మానసిక ఒత్తిడిని దూరం చేస్తూ, శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవడానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని, సహృద్భావ వాతావరణానికి బాటలు వేస్తాయన్నారు. జిల్లా ఆఫీసర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో శనివారం రాష్ట్రస్థాయి ఓపెన్ మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్  2024 క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. అనునిత్యం దైనందిన కార్యకలాపాలలో నిమగ్నమై ఉండే వివిధ వర్గాల వారికి మానసికోల్లాసాని అందించేందుకు క్రీడలు ఉపకరిస్తాయన్నారు. ఈ దిశగా ఆఫీసర్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ క్రీడా పోటీలను నిర్వహిస్తుండటం అభినందనీయమని నిర్వాహకులను ప్రశంసించారు. నేటి తరం ఆరోగ్యాల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ క్రీడలు, వ్యాయామాలు, యోగా వంటి అభిరుచులను అలవర్చుకుంటున్నారని, ఇది ఆహ్వానించదగ్గ పరిణామమన్నారు. ఆఫీసర్స్ క్లబ్‌లో సభ్యత్వం అంటేనే ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించబడుతుందని దీని ప్రతిష్టను మరింతగా ఇనుమడింపజేసేలా వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆఫీసర్స్ క్లబ్ అభివృద్ధికి తన వంతు తోడ్పాటునందిస్తానన్నారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్, ఆఫీసర్స్ క్లబ్ ఉపాధ్యక్షులు తాహెర్‌బిన్ హందాన్ మాట్లాడుతూ క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ఇందులో భాగంగానే సిఎం రేవంత్‌రెడ్డి స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారన్నారు. కాగా నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్‌కు స్విమ్మింగ్‌పూల్ మంజూరు చేయించేందుకు జిల్లా యంత్రాంగం తరపున ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్‌ను కోరగా జిల్లా పాలనాధికారి సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, జిల్లా టీజీఓల సంఘం అధ్యక్షులు అలుక కిషన్, ఆఫీసర్స్ క్లబ్ ప్రతినిధులు వెంకటరమణ, గంగాకిషన్, భక్తవత్సలం, రాంకిషన్‌రావు పాల్గొన్నారు.)



# ధాన్యం కొనుగోలు ప్రక్రియలో లోటుపాట్లు లేకుండా చర్యలు చేపట్టాలి



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి:** వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్(రెవెన్యూ)కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు.శనివారం బైంసా మండల వానల్‌పాడ్ గ్రామంలో సహకార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలనీ ఆదేశించారు.పంటను అమ్మేందుకు వచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు.ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యపు మద్దతు ధర,తేమశాతం వివరాలు,రైతు సహాయ కేంద్రం యొక్క నంబరు తదితర వివరాలు తెలిపే బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.రైతులు నుంచి ఆధార్,బ్యాంక్,పట్టా పాస్ బుక్ తదితర జిరాక్స్ కాపీలను తీసుకొని త్వరితగతిన ధాన్యం అమ్మిన డబ్బులు వారి ఖాతాల్లో జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం శ్రీ రాజరాజేశ్వర్ రైస్ మిల్లును అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రతి రైసుమిల్లులో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలన్నారు.రైతుల నుంచి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని పకడ్బందీగా భద్రపరచాలన్నారు.అనంతరం బైంసా మండలంలోని పెండ్ పల్లి గ్రామంలో పిఎసిఎస్(ప్రాథమిక వ్యవసాయ రుణ సంఘం) వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు.నిర్ణీత తేమశాతం పొందగానే రైతుల నుంచి వరి ధాన్యాన్ని సేకరించి వెంటవెంటనే ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.సేకరించిన ధాన్యానికి సంబంధించి రైతులకు రసీదుని ఇవ్వాలని తెలిపారు.కొనుగోలు కేంద్రానికి సంబంధించి రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్,అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో పూర్తి సౌకర్యాలు కల్పించాలి

కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :** ప్రభుత్వం రైతు సంక్షేమం దృష్ట్యా జిల్లాలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించాలని కొమురం భీం ఆసిఫాబాద జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. శనివారం కాగజ్‌నగర్ మండలంలోని సీతానగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని, రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, నీడ, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, టార్పాలిన్ కవర్లు, గన్నీ సంచులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. తూకం, తేమ యంత్రాలను వినియోగించి నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. సన్న రకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ ఇస్తున్నందున సన్న రకం ధాన్యం అధికంగా వచ్చే అవకాశం ఉందని, కొనుగోలు సమయంలో ధాన్యాన్ని పరిశీలించాలని తెలిపారు. తేమ 17 శాతం లోపు ఉంటే విధంగా చూసుకోవాలని, చెత్త, తాలు, మట్టి గడ్డలు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో రైతులు పాటించాల్సిన నిబంధనలను రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులకు వరుస క్రమంలో టోకెన్లు జారీ చేయాలని, టోకెన్ల ప్రకారం రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. తూకం పూర్తి అయిన వెంటనే ధాన్యాన్ని జిల్లాలో టాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు సామర్థ్యానికి అనుగుణంగా తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రబ్బాని, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి మనోహర్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, తహసీల్దార్ కిరణ్‌కుమార్, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, సంబంధిత అధికారులుఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ అభివృద్ధికి విరాళం

**ప్రజాపక్షం/చొప్పదండి:**చొప్పదండి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయ అభివృద్ధికి రామడుగు మండలం వెంకట్రావుపల్లె గ్రామానికి చెందిన బద్దం మల్లవ్వ లచ్చిరెడ్డి, బద్దం స్వప్న మహిపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు రూ.10116 లను ఆలయ కమిటీ సభ్యులకు అందజేసి భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం, ఉపాధ్యక్షులు ఎన్నం మునీందర్, పోరండ్ల భాస్కర్, ఎలిగేటి రాములు, దుంపేటి కొండయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/చొప్పదండి:**చొప్పదండి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తదనంతరం స్వీట్ల పంపిణీ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్‌రెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు పురం రాజేశం, జిల్లా అధికార ప్రతినిధి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, కౌన్సిలర్ కొట్టె అశోక్, పట్టణ మాజీ అధ్యక్షుడు ముద్దం తిరుపతి, గుర్రం రమేష్, వొల్లాల కృష్ణహరి, ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్, విద్యాసాగర్‌రావు, మావురపు రాములు, కదరి శంకర్, మునిగాల రాజేందర్, మార్కెట్ డైరెక్టర్లు, మహిళా నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రైతు బజార్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతిలక్ష్మ ణ్

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:**రైతు పండించిన కూరగాయలు నేరుగా రైతు బజారులో అమ్ముకోవాలని రైతు బజార్‌లో రైతులు పండించిన పంటలను ఉత్పత్తి దారులు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాలజ్యోతి లక్ష్మ ణ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని రైతుబజార్‌ను మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతిలక్ష్మ ణ్ , మున్సిపల్ కమిషనర్ చిరంజీవితో ఆకస్మీకంగా తనిఖీ చేశారు. రైతులు పండించిన పంట ఉత్పత్తులునేరుగా రైతు బజారుకు తెచ్చుకుని విక్రయించుకోవాలని సూచించారు.



రైతు బజార్ వద్ద కాకుండా రోడ్డపై కూరగాయలు అమ్మకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటేన్ రాము సిబ్బంది తదితరులు ఉన్నారు

## సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలి

### డిఎంఅండ్‌హెచ్‌ఒ



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**కరీంనగర్ జిల్లాలోని గంగాధర, గుండి, రామడుగు పిహెచ్‌సిలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకటరమణ ఆకస్మిక తనిఖీ చేశారు. ఓపిడి సేవాలను అందించాలని, సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిసరాలు ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. రికార్డులను పరిశీలించి అందిస్తున్న ఓపి సేవలు, రక్త పరీక్షలు, ఫార్మసీ గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఏఎన్‌సి, పిఎన్‌సిలకు సాధారణ ప్రసవాలు, హెల్త్ చెకప్‌ల యొక్క ప్రాముఖ్యత తెలిసేలా అవగాహన కల్పించాలని తెలియజేశారు. కార్యక్రమంలో యంసిహెచ్ పిఓ డా.సన జవేరియా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దాసారపు సదానందం జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/జమ్మికుంట:**టిజిపిఎస్టేట్ సెక్యురిటీ ఫోర్స్ కన్వీనర్ దాసారపు సదానందం జన్మదిన వేడుకలు శనివారం జమ్మికుంట పట్టణంలో టిజిపి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ ఆద్వర్యంలో 38వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానించారు. సదానందం గత పదేళ్లుగా సామాజిక ఉద్యమాలే కాకుండా స్వేరోస్, తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్‌లో సుధీర్ఘంగా పనిచేస్తూ తన సేవలనందించారని తెలిపారు. ఆయన సమాజానికి మరింతగాఐటం నెంబర్ 02

## బైంసా విద్యార్థికి రామ్ లాలా అవార్డు..

**ప్రజాపక్షం/బైంసా :**ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన అయోధ్య రామ మందిరం ప్రాంగణంలో నిర్వహించిన కూచిపూడి నృత్య పోటీల్లో బైంసా పట్టణంలోని ఏపీ నగర్ కాలనీకి చెందిన కోలావాడ్ సాత్విక అత్యుత్తమ ప్రదర్శన కనపరిచి ప్రతిష్టాత్మకమైన రామ్ లాలా అవార్డును సొంతం చేసుకున్నారు.పట్టణంలోని ఏపీ నగర్ కాలనీకి చెందిన గంగాధర్ ,విజయలక్ష్మి దంపతుల కుమార్తె అయిన సాత్విక ప్రస్తుతం పట్టణంలోని వశిష్ట జూనియర్ కళాశాలలో రెండవ సంవత్సరం విద్యను అభ్యసిస్తుంది.ఈవారం అయోధ్యలో నిర్వహించిన కార్యక్రమంలో వందలాది మంది తో పాటీపడి అవార్డును




కైవసం చేసుకున్నసందర్భంగా వశిష్ట కళాశాల యాజమాన్యం విద్యార్థిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల వెంకటేష్ అధ్యాపకులు మెంచు శివాజీ,గంగాధర్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువకులకు సన్మానం

**ప్రజాపక్షం/తలమడుగు :** మండలంలోని ఖోడద్ గ్రామానికి చెందిన సాకి ప్రణీత్,నల్ల ప్రశాంత్,మీటిపెల్లి సం తో ష్ ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సా ధిoచడంతో శనివారం గ్రామస్థుల ఆధ్వర్యంలో సన్మానించారు.తలమడుగు మాజీ జెడ్‌పిటిసి గోక గణేష్ రెడ్డి,మాజీ ఎంపిపి కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్ వారిని శాలువాతో సత్కరించి అభినందించారు.వీరి వెంట మాజీ సర్పంచులు సాకే ఆనంద్,పురుషోత్తం,తలార్ల అ నిల్ మాజీ ఎంపిటిసి వెంకన్న యాదవ్ ,మాజీ కొఆప్షన్ మెంబర్ బాబు ఖాన్ ,మాజీ ఉప సర్పంచ్ నారాయణ రెడ్డి, విలాస్ యాదవ్,రావుల నారాయణ, పన్నాల భోజరెడ్డి,మోహన్ రెడ్డి,గంగారెడ్డి,దేవిదాస్,మంత్రి సంతోష్,సుదర్శన్,బాబురావు,గంగన్న గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



## లక్ష్యాన్ని మించి ధాన్యం కొనుగోలు చేస్తాం

**ప్రజాపక్షం/నిజాంసాగర్:**తమకు కేటాయించిన లక్ష్యాన్ని మించి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని అచ్చంపేట్ సొసైటీ చైర్మెన్ నర్సింహారెడ్డి అన్నారు. ఆయన శనివారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సొసైటీ పరిధిలో 899 మంది రైతులకు చెందిన ధాన్యం 55 వేల క్వింటాళ్ళు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో గోర్గల్ శివారులో నిర్మించిన ఫంక్షన్‌హాల్‌ను ఈనెల 19న వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు, ఎంపీ సురేష్‌షెట్కార్‌లు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట సొసైటీసిఇఒ సంగమేశ్వర్‌గౌడ్ తదితరులున్నారు.

సేవలందించాలని ఆకాంక్షించారు.

## ఉత్కర్ష అభియాన్ వైద్య శిబిరం

**ప్రజాపక్షం/బాన్సువాడ:**బాన్సువాడ మండలంలోని చిన్న రాంపూర్ గ్రామంలో శనివా రం గ్రామ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమ ంలో భాగంగా ప్రాథమిక కేంద్రం ఆధ్వర్య ంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ స ందర్భంగా పిహెచ్‌సి వైద్య సిబ్బంది వైద్య శి బిరానికి విచ్చేసిన ప్రజలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది హి మ ప్రియ, ఏఎన్‌ఎం సావిత్రి, ఆశా వర్కర్లు సవిత, సంగీత గ్రామస్తులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న విద్యుత్ ఉద్యోగులు..

**ప్రజాపక్షం/తలమడుగు ;**తలమడుగు మండలం సాయిలింగి వృద్ధాశ్రమానికి శనివారం తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగులు సిఎండి వరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో 20 వేల రూపాయల చెక్కును విద్యుత్ ఎస్ఈ చౌహన్ చేతుల మీదుగా అందశారు. వృద్ధాశ్రమం వ్యవస్థాపక అధ్యక్షుడు దెబ్బది ఆశోక్‌ను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్ఈ చౌహన్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగులు అందరూ కలిసితమ నెల సాలరీలో కొంత డబ్బులు జమ చేసి రాష్ట్రంలోని జిల్లాలో పనిచేస్తున్న ఎన్‌జిఒలకు ఆర్థిక తోడ్పాటును అందిస్తుందని అందులో భాగంగానే సాయిలింగి వృద్ధాశ్రమానికి విద్యుత్ ఉద్యోగుల తరపున 20వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగిందని,ప్రతి నెల 20వేల రూపాయలు ఆన్లైన్ ద్వారా సాయిలింగి వృద్ధాశ్రమం అకౌంట్లో జమ చేయడం జరుగుతుంది అని అన్నారు.అనంతరం సంస్థ అధ్యక్షుడు దిబ్బడ అశోక్ మాట్లాడుతూ ఉద్యోగులు వృద్ధాశ్రమానికి తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ ఎస్ఈ చౌహన్,డిఈ అపరేషన్ హరికృష్ణ,డిఈ,ఎంఆర్టి ప్రభాకర్,ఎస్ఏఓ శ్రీనివాస్,ఏవో రెవెన్యూ దిగంబర్ సహాని,రూరల్ ఈ సతీష్ కుమార్,కిరణ్ నాయుడు,శ్రవణ్ తదితరులు ఉన్నారు.



## ఉసిరి దీపాలతో అలంకరణ

**ప్రజాపక్షం/జమ్మికుంట:**కార్తీక పౌర్ణమి సంధర్బంగా జమ్మికుంట రామాలయంలో ప్రత్యేక తాత్కాలిక కోనేరును ఏర్పాటు చేసి 20 నదుల జలాలతో శ్రీకృష్ణుడు శంకరుని అలంకరించారు. కార్తీక దీపాలతో భారీ ఎత్తున భక్తులు కోనేరులో దీపాలను వదులుతూ దీపోత్సవాన్ని నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆలయ అర్చకులు వెంకటాచార్యులు , చైర్మన్ జునూతుల ఇంద్రారెడ్డి దీపోత్సవాన్ని ప్రారంభించారు. గర్భాలయంలో స్వామి వారిని భక్తులు దర్శించుకుని అర్చనలు చేశారు. ఉసిరి దీపాలతో అలంకరించారు.

## కెపాసిటర్ వినియోగంతో లాభాలు

**ప్రజాపక్షం/బీర్‌పూర్:**జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని మంగెల గ్రామంలో పొలం బాట కార్యక్రమానికి విద్యుత్ శాఖ సహాయక అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ రై తులతో ముఖాముఖి కార్యక్రమం చేపట్టా రు. ఈ సందర్భంగా రైతులతో కెపాసిటర్ వి నియోగం వల్ల వచ్చు లాభాలను మరియు విద్యుత్ ప్రమాదాల నివారణ గురించి అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో రైతు లు నరేంధర్,తిరుపతి,బాలయ్య,రాజన్న, వెంకటేష్,పెద్దమల్లయ్య,రాజన్నపాల్గొన్నారు

## నిరుపేద యువతికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/బీర్‌పూర్:** జగిత్యాల జిల్లా జిల్లా బీర్‌పూర్ మండలంలోని తాళ్ల ధర్మారం గ్రామానికి చెందిన నిరుపేద యువతి నారపాక ఆశయ్య కూతురు స్నేహ వివాహ ఖర్చుల నిమిత్తం స్థానిక శాసనసభ్యులు డాక్టర్ సంజయ్‌కుమార్ శనివారం 10000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని స్థానిక నాయకుల ఆధ్వర్యంలో అందించారు. ఈ సహాయం అందించిన డాక్టర్ సంజయ్‌కుమార్‌కి పెళ్లికూతురు తండ్రీ నారపాక ఆశయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ నారపాక రమేష్, సంఘం అధ్యక్షులు నారపాక గంగయ్య, శేఖర్, నరేష్ నర్సయ్య, వర్ధన్ పాల్గొన్నారు.



## బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్..




**ప్రజాపక్షం/సోన్:**బాసర ట్రిపుల్ ఐటీ ని బిజెపి నాయకులు ముట్టడిస్తారన్న ముందుస్తు సమాచారంతో శనివారం మండలంలోని ఉన్న బిజెపి నాయకులను అరెస్టు చేశారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్ మాట్లాడుతూ..ఆత్మహత్యలకు కారణ విద్యార్థులు ఉపాధ్యాయులు మధ్య సఖ్యత లేకపోవడమేనని,ముందస్తు అరెస్టులను ఖండించారు.అరెస్ట్ అయిన మండల నాయకులు ముత్కపల్లి నరేష్,దావ సాయన్న,ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు.

## భూమి కబ్జా చేస్తున్నారని సిపికి ఫిర్యాదు

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్:**తన భూమిని కబ్జా చేస్తున్నారని వావిలాలపల్లికి చెందిన కర్ర గణపతిరెడ్డి సిపి కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లుగా గురువారం తెలిపారు. ఫిర్యాదు దారుడు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ రూరల్ మండలం వల్లంపహాడ్ గ్రామంలో 2012లో తన కొడుకు, కోడలు పేరు మీద 37 గంటల భూమి కొనుగోలు చేశారు. వారి ఆధీనంలో ఉన్న భూమిని లక్ష్మణ్ సంతోష్ రెడ్డి, స్వామిరెడ్డి కలిసి తన భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తుండడంతో పాటు బెదిరింపులకు గురిచేయగా 2021లో రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అనంతరం కోర్టులో సివిల్ దావా ఫైల్ చేశామని పేర్కొన్నారు. కోర్టులో వివాదంలో ఉన్న భూమిని తిరుపతి, ఎల్.లక్ష్మణ్‌లు కొనుగోలు చేసి తన భూమిని కబ్జా చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## అట్రాసిటీ కేసుపై ఎసిపి విచారణ

**ప్రజాపక్షం/జమ్మికుంట:**జమ్మికుంట, నగురం గ్రామాలలో కులం పేరుతో దూషించినట్లు బాధితులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా హుజురాబాద్ ఎసిపి సిహెచ్ శ్రీనివాస్ జి.శనివారం విచారణ చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని పద్మశాలి వాడలో నివాసం ఉంటున్న ఈర్ల రజితను తన ఇంటి పక్కన నివాసముంటున్న మడిపల్లి అనిల్ అనే వ్యక్తి కులం పేరుతో దూషించినట్లు ఫిర్యాదు చేయగా శనివారం ఎసిపి విచారణ చేపట్టారు. మండలంలోని నగురం గ్రామంలో కవ్వంపల్లి లలిత అనే మహిళ తనను కులం పేరుతో దూషించిందని, అదే గ్రామానికి చెందిన పాశికంటి రాణి, తిరుపతిలపై ఫిర్యాదు చేయగా శనివారం ఎసిపి గ్రామంలో విచారణ చేపట్టారు.

## నేడు తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాక

**ప్రజాపక్షం/కరీంనగర్ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ఆదివారం కరీంనగర్ జిల్లాలో పర్యటించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు కరీంనగర్ జిల్లా చెర్లబూత్కూరు గ్రామంలోపర్యటించనున్నారు.ఆయన పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.

## కుటుంబ సర్వేపై సమీక్ష సమావేశం

**ప్రజాపక్షం/ముత్తారం :** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే పై ఎంపీడీవో సురేష్ సూపర్ వైజర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఎన్యూమరేటర్లు లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే పై ఏమైనా ఇబ్బందులు కలిగాయా అని సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఐకెపి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు ప్రచారం నిర్వహించిన కార్పొరేషన్ చైర్మన్



**ప్రజాపక్షం / బాన్సువాడ :**దెగ్లూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని తాలూకా సావళి, చిన్న ఆర్లి, డౌర్, కొండల్‌వాడి గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు మహా వికాస్ అఘాడి దేగ్లూర్ అసెంబ్లీ అభ్యర్థి నివర్తి రావుకు మద్దతుగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహా వికాస్ అఘాడి అభ్యర్థులను భారీ మెజార్టీతో ప్రజలు ఆశీర్వదించి గెలిపించినట్లయితే రాష్ట్రంలో సుస్థిరమైన పాలన, మెరుగైన పాలన ప్రజలకు అందిస్తుందన్నారు. మంచి మనసున్న వ్యక్తి అన్ని వర్గాల ప్రజలతో కలిసిపోయే మనస్తత్వం ఉన్న నివర్తి రావును నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సిద్దిరాం, మౌల, అహ్మద్, సలీం, శ్రవణ్, నరహరి, మోహన్, రవి, ఫారూఖీ, సలీం, ఇమ్రాన్, షకీల్, కామారెడ్డి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖలేఖ్, వర్ని మార్కెట్ కమిటి ఛైర్మన్ సురేష్ బాబా, వైస్ ఛైర్మన్ లక్ష్మణ్, బాన్సువాడ నియోజకవర్గ నాయకులు కొట్టం మనోహర్, మాజీ ఎంపిపి పవన్, నాయకులు తోట అరుణ్, బోయిని శంకర్, తోట రాజు, యామా రాములు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, గంగాధర్, అజీమ్, మారుతి, ఆరిఫ్, షాహబ్, రాయిస్, మన్నన్, కమురుద్దీన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు అల్ఫోర్స్ టైనీటాట్స్ విద్యార్థి ఎంపిక



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**కరీంనగర్‌లోని వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనిటాట్స్ పాఠశాలకు చెందినటువంటి విధ్యార్థి రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. చెస్ ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని, తద్వారా రోజువారీ కార్యక్రమాలను ఉత్సాహంగా, ఉత్తేజంగా నిర్వర్తించి విజయం సాధించగలుగుతామని వారు తెలిపారు. చెస్ మేధస్సును పెంపొందించే క్రీడగా ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. చెస్ క్రీడలలో ఉన్న చిట్కాల ద్వారా సంచలనాత్మక ఫలితాలను నమోదు చేయడమే కాకుండా విద్యలో సునాయాసంగా అంశాలను నేర్చుకోగలుగుతారని చెప్పారు. పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులచే అత్యుత్తమ శిక్షణను ఇస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పోటీలకు ఎంపిక చేస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల రాష్ట్రరాజధాని హైదరాబద్‌లో నిర్వహించినటువంటి ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి విధ్యార్థి కె.సుప్రీత్ (10వ) అత్యుత్తమ ప్రదర్శన కనబరచడమే కాకుండా రాష్ట్రస్థాయిలో ఐదవ స్థానంలో నిలిచి పతకం కైవసం చేసుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రదర్శనతో పాటు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికకావడం గొప్ప విషయమని అభివర్ణిస్తూ జాతీయస్థాయిలోనూ విజయాన్ని నమోదు చేసి తెలంగాణ రాష్ట్ర క్రీడకు వన్నె తేవాలని కోరారు.

## రక్తదాన శిబిరం , రక్త వర్గీకరణ కార్యక్రమం




**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** రక్తదాన శిబిరం ,రక్త వర్గీకరణ కార్యక్రమం ఈరోజు విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో స్థానిక జగిత్యాలలో పట్టణంలోని శ్రీ చైతన్య డిగ్రీ కాలేజీలో దదిచీ రక్తదాన శిబిరం మరియు రక్త వర్గీకరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అయోధ్యలో 1992 లో కర సేవకులు కళంకిత కట్టడాన్ని తొలగించిన రోజును మొట్టమొదటగా అమరులైన కొఠారి సోదరులను స్మరిస్తూ ప్రతి సంవత్సరము దేశవ్యాప్తంగా లక్షలాది కార్యకర్తలు దదిచి రక్తదాన శిబిరాలను నిర్వహించి లక్షా 30 వేల యూనిట్ల రక్తాన్ని ఇవ్వడం జరుగుతుందని, అందులో భాగంగా శనివారం రోజున జగిత్యాల పట్టణంలో బజరంగ్దళ్ కార్యకర్తలు యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేయడం జరిగిందని ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్, ప్రాంత గో రక్ష టోలి ప్రముఖ్ ఊట్కూరి రాధా కృష్ణారెడ్డి, జిల్లా సహా కార్యదర్శి గాజోజు సంతోష్, నగర అధ్యక్షులు జిట్టవేణి అరుణ్, బజరంగ్దళ్ జిల్లా సంయోజక్ కల్లెడ రోహిత్, బజరంగ్దళ్ జిల్లా కళాశాల ప్రముఖ త్రిలోక్, రక్త వర్గీకరణకు సహకారం అందించిన మల్యాల శ్రీ ల్యాబ్ సంపత్ కుమార్, జగిత్యాల లక్ష్మి ల్యాబ్ సుధాకర్, కమల్, సంజయ్, బజరంగ్దళ్ నగర సంయోజక్ పాదం మహేందర్, మామిడాల రాములు, శ్రీధర్, తవుటు రామ చంద్రం, ఎదురుగట్ల పరంధాం ,విశ్వ, కృష్ణ, రాజ్, వివేక్, విష్ణు, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, భజరంగ్దళ్ కార్యకర్తలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

## వైభవం..గోపాలుడి రథోత్సవం..

### హాజరైన అసెంబ్లీ ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**మండల కేంద్రంలో శ్రీవేణుగోపాల స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది. కార్తిక మాస శుభ సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల ప్రజలు,ప్రజాప్రతినిధులు,గ్రామస్థులు హాజరయ్యారు.వేణుగోపాలస్వామి రథోత్సవానికి రాజన్నసిరిసిల్లా జిల్లా ఇంచార్జ్ కేకే మహెందర్‌రెడ్డి వచ్చారు.ఆయనకు ప్రత్యేక ఆహ్వానితులుగా కండువా కప్పి తీర్థ ప్రసాదం అందించారు. ఆలయ కమిటి చైర్మెన్ గడ్డం జితెందర్,వైస్ చైర్మెన్ గంట వెంకటేష్‌గౌడ్ .అర్చకులు నవీన్‌చారి అద్వర్యంలోఈ ఉత్సవం నిర్వహించారు.వేణుగోపాలుడిని సమేతంగా రుక్మిణి సత్యభామ గరుడసేవలో పాల్గొన్నారు.)లడ్డూ వేలం యథావిధిగా కొసాగింది,మొదటి లడ్డు 50,216 బొమ్మకంటి అభిమన్యూ దంపతులు దక్కించుకున్నారు.రెండోలడ్డూ,మూడో లడ్డూలు1 5.115, చొ ప్పున సూపర్‌మార్కెట్ సంతోష్ చందుపట్ల మహెందర్‌రెడ్డి వేలంపాటలో లడ్డూలను కైవసం చే, రథం లాగేసరికి శనివారం అర్ధరాత్రి ఒంటిగంటన్నర అయ్యింది.మహిళలు హరతులు పట్టారు.కార్యక్రమానికి గుండారపు కృష్ణ రెడ్డి,చీటిలక్ష్మణ్‌రావు,తోట ఆగయ్య,నేవూరి వెంకట్ రెడ్డి,వంగగిరిధర్‌రెడ్డి,రాజం,మహిళలు,భక్తులు,గ్రామస్థులు పెద్ద ఎత్తున్న సంఖ్యలో పాల్గొన్నారు.

## పుట్టుకతో గుండె జబ్బులు వచ్చే చిన్నారులకు వైద్య చికిత్స

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:** జిల్లాలో పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు గల చిన్నారులకు వైద్య చికిత్స అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు .ఆర్.బి.ఎస్.కే ద్వారా జూలై నెల నుంచి జిల్లాలోని పాఠశాలల్లో నిర్వహించిన మెడికల్ క్యాంపు ల ద్వారా 36 మంది గుండె జబ్బులు గల చిన్నారులను గుర్తించామని కలెక్టర్ తెలిపారు. హైదరాబాద్ లోని అపోలో ఆసుపత్రి ద్వారా ఇప్పటి వరకు 19 మంది చిన్నారులకు హార్ట్ సర్జరీ, 3 చిన్నారులకు మెడికల్ మేనేజ్మెంట్, 4 చిన్నారులకు రివ్యూ ద్వారా మొత్తం 26 మంది చిన్నారులకు వైద్య చికిత్స పూర్తి చేశారని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం అపోలో ఆసుపత్రిలో మరో 4 చిన్నారులకు చికిత్స జరుగుతుందని, వారం రోజులలో 2 చిన్నారులకు అడ్మిట్ చేస్తామని, కార్డియాక్ క్యాంపు కోసం 1 చిన్నారి ని కూడా త్వరలోనే అడ్మిట్ చేస్తారని, మిగతా 3 రినీ ఆపరేషన్ కోరకు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.గుండె జబ్బు గల చిన్నారులందరికీ మెరుగైన వైద్య చికిత్స అందిస్తూ వారి ప్రాణాల సంరక్షణకు జిల్లా తరపున సంపూర్ణంగా కృషి చేస్తున్నామని వీటికి కృషి చేసినా జిల్లా వైద్య అధికారి డా.అన్న ప్రసన్న కుమారి, ఆర్.బి.ఎస్. కె. ప్రోగ్రాం అధికారి డా. కిరణ్ కుమార్ నీ, ఆర్బి.ఎస్.కే. మొబైల్ హెల్త్ టీమ్స్‌ని అభినందిస్తున్నామనీ జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## రైతుల సంక్షేమానికి కృషి చేస్తా

### ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**ప్రజాపక్షం/ముధోల్:**రైతుల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు.ముధోల్ మండలంలోని సరస్వతి నగర్ గ్రామానికి చెందిన వాగ్మారే మురళీధర్ అనే రైతు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది,శనివారం అతని,సతీమణి అయిన లక్ష్మి బాయ్‌కి మంజూరైనా 5 లక్షల రూపాయల రైతు భీమాను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ రైతులందరికి ఎల్లేవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.రైతులకు ప్రభుత్వం ద్వారా రావాల్సిన పథకాలను వారికీ అందజేయడం తన బాధ్యతన్నారు.ఈ కార్యక్రమంలో ఎఇఒరాణి,ముధోల్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ సాయిరాం,బిజెపినాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.

## మార్కెట్ వైస్ చైర్మన్, డైరెక్టర్లకు సన్మానం

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ నూతన వైస్ చైర్మన్, డైరెక్టర్లను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంగిలే రామారావు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ పథకాలను రైతులకు అందేలా కృషి చేయాలని నూతన కమిటీకి ఆయన సూచించారు. రైతులకు, వ్యాపారులకు, హమాలీలకు వారధిలా పనిచేస్తూ పాలకవర్గం అందుబాటులో ఉండాలని కోరారు. పార్టీ కష్టకాలంలో వెన్నంటి ఉన్న కార్యకర్తలకు, నాయకులకు అధిష్టానం న్యాయం చేస్తుందనడానికి మార్కెట్ కమిటీ నిదర్శనమన్నారు. వైస్‌చైర్మన్ ఎర్రం సతీష్‌రెడ్డి, డైరెక్టర్లు ఉప్పుల శ్రీనివాస్‌రెడ్డి, సునీల్, సూర్య, శ్రీపతిరెడ్డి, రాజేశ్వర్‌రావు, శ్రీనివాస్, సదానందం, రషీద్, శ్యాంకుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి సలీం, అశోక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## 010 పద్దు ద్వారా టీచర్లకు వేతనాలు చెల్లించాలి..!

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలోని శనివారం మోడల్ స్కూల్ ఆవరణ ముందు ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు అందించాలని 010 సాధన సమితి ఆధ్వర్యంలో భోజనం విరామ సమయంలో ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని మోడల్ పాఠశాల ముందు ఉపాధ్యాయులు ఫ్లకార్డ్స్ ప్రదర్శించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా 010సాధన సమితి సభ్యులు మాట్లాడుతూ మోడల్ పాఠశాల ఉపాధ్యాయులకు 010 పద్ధతి ద్వారా వేతనాలు చెల్లించాలని త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో 010 అమలు సాధించే ఉపాధ్యాయ సంఘాలకు మాత్రమే తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, శాంతి, చైతన్య, అశోక్, సునీత, స్వర్ణలత, నిర్మల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పత్రికముద్రణా కేంద్రం సందర్శన



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:కరీంనగర్‌లోని కొత్తపల్లిలో గల అల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్ విద్యార్థులు జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకుని పత్రికా ముద్రణ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బయలుదేరే ముందు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి మాట్లాడారు. పత్రికలు సమాజ అభివృద్ధికి ప్రతీకలని, అన్ని రకాలుగా దోహదపడతాయని తెలుపుతూ ప్రతి ఒక్కరు పత్రిక పఠనాన్ని పెంపొందించుకోవాలన్నారు. సమాజం పట్ల అవగాహనను పెంపొందించుకుని అగ్రప్రధాన పయనించి సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని వారు చెప్పారు. దేశ విదేశాలు సైతం సాంకేతిక పరిజ్ఞానం, అభివృద్ధి చెందుతున్నప్పటికీ, ప్రభుత్వాన్ని జాగ్రత్తలు చేయవచ్చని అభిప్రాయపడ్డారు. జాతీయ పత్రిక దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులు వివిధ పత్రిక రంగాలలో విధులు నిర్వహిస్తున్న ప్రాతికేయులకు శుభాభినందనలు తెలియజేశారు. పత్రిక ముద్రణ కేంద్రంలో విద్యార్థులు వివిధ విభాగాలను సందర్శించి పత్రిక ముద్రించే విధానాన్ని తెలుసుకున్నారు. పత్రిక ముద్రణకు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను వారికి సిబ్బంది తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ వైష్ణవ ఆయుత చండీ అతిరుద్రం పూజ..



ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్:ఈ భూ ప్రపంచం అంతా సుభిక్షంగా ఉండాలని శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి వారు చేపట్టిన మహోన్నత అద్భుతమైన,ఆధ్యాత్మిక,మహా పవిత్రమైన శ్రీ వైష్ణవ అయుత చండీ అతిరుద్రం యాగం మన నిర్మల్ పట్టణంలో నిర్వహించుకోవటం ఎన్నో జన్మల పుణ్యఫలం అని మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు.ప్రతీ ఒక్కరూ ఈ పూజ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అన్నారు.84వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవము లో భాగంగా జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయం ఎదురుగా శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా శాంతి యాగంలో భాగంగా శనివారం నిర్వహించిన సుదర్శన యాగం,చండీ యాగం కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్,కౌన్సిలర్లు గండ్రత్ రమణ,లక్కకుల నరహరి,అదుముళ్ళ పద్మాకర్,పూదరి రంజిత్,తదితరులు పాల్గొని స్వామి వారి దివ్యా ఆశీస్సులు అందుకున్నారు.అనంతరం యాగశాల ప్రదక్షణ చేసి,కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీ కృష్ణ స్వరూపానంద స్వామి వారు వేద పండితులు ఆశీర్వచనాలు అందచేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి

-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపు



ప్రజా పక్షం /వేములవాడ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడ అర్బన్ మండలం చిర్లవంచ గ్రామంలో మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రజల అభ్యున్నతి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ధృఢ సంకల్పంతో ముందుకు పోతుందని తెలిపారు. ఈ నెల 20 నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడకు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి వస్తున్నారని వేములవాడ అర్బన్ మండలంలోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ముంపు గ్రామాల సమస్యలు పరిష్కారానికి ముఖ్యమంత్రి పర్యటన ఒక వేదికగా నిలుస్తోందని అభిప్రాయపడ్డారు. చిర్లవంచ గ్రామంలో బెడ బుడగ జంగల వారికి స్మశాన వాటిక కోసం ఎకరం స్థలం కేటాయించినట్లు పేర్కొన్నారు. గతంలో టీపీసీసీ హోదాలో ముంపు గ్రామాల్లో రేవంత్ రెడ్డి బస చేసారని వారికి ముంపు గ్రామాల సమస్యలపై పూర్తి అవగాహనా ఉందని తెలిపారు. వారి ఆధ్వర్యంలో ముంపు గ్రామాల ప్రజల సమస్యలు పరిష్కారం లభిస్తుందన్నారు.

# గ్రూప్-3 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా ఈనెల 17 , 18 లలో జరగనున్న గ్రూప్ 3 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు తెలిపారు. 17 న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సెకండ్ సెషన్ పరీక్షలు జరుగుతాయని, ఆ మరుసటి రోజైన 18న ఉదయం సెషన్‌లో పరీక్ష ఉంటుందని వివరించారు. జిల్లాలో మొత్తం 19941 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. అభ్యర్థుల సంఖ్యకనుగుణంగా మొత్తం 66 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశాయన్నారు. కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా ప్రతి మూడు కేంద్రాలకోకరు చొప్పున 22 మంది ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించామని, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు అనుక్షణం నిశిత పర్యవేక్షణ జరుపుతామని, సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరుగుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా సజావుగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.

**ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ముందస్తుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి:**ఆర్మూర్ మార్గంలో అడవిమామిడిపల్లి వద్ద ఆర్‌యుబి నిర్మాణం పనులు కొనసాగుతున్న దృష్ట్యా ఈనెల17,18లలో గ్రూప్ 3 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నిర్ణీత సమయానికి ముందే తమకు కేటాయించబడిన పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు సూచించారు. అడవిమామిడిపల్లి వద్ద ఆర్‌యుబి పనులు జరుగుతున్నందున నవంబర్ 10 నుండి డిసెంబర్ 10 వరకు నెల రోజుల పాటు నిజామాబాద్‌ఆర్మూర్ మార్గంలో వాహనాల రాకపోకలనుదారి మళ్లించటం జరిగిందని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రూప్3 పరీక్షల కోసం ఆర్మూర్ వైపు వెళ్లాల్సిన వారు ఆర్మూర్ నుండి నిజామాబాద్ వైపు వచ్చే అభ్యర్థులు ప్రత్యామ్నాయ మార్గాలలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాల్సి ఉన్నందున నిర్ణీత సమయం కంటే ముందుగానే బయల్దేరాలని కలెక్టర్ సూచించారు.

# ఆలయంలో చోరీ :అమ్మవారి పుస్తెలు అపహరణ

- పోలీసులకు ఫిర్యాదు చేసిన గౌడ కులపెద్దలు

ప్రజాపక్షం/రామగిరి :పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని పిల్లిపల్లెలో గల గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ ఆలయంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడ్డారు. ఆలయంలో అమ్మవారి విగ్రహం మెడలో సుమారు రూ, 20 వేల విలువ గల పుస్తెలు అపహరణకు గురైంది. రేణుక ఎల్లమ్మ ఆలయంలో రాత్రి పెద్ద ఎత్తున శబ్దాలు రావడంతో ఆలయం సమీపంలోని గృహ వాసులు నిద్ర నుండి మేల్కొని రేణుక ఎల్లమ్మ ఆలయంలో పూజారికి ఫోన్ చేసి సమాచారం అందించారు. ఆ రాత్రే వెంటనే ఆలయం వద్దకు పలువురు గౌడ కుల పెద్దలు చేరుకున్నారు. అప్పటికి ఆలయంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి ఉన్నట్లు గ్రహించారు. గుడిలో ఉన్నది ఎవరు అని ప్రశ్నించగా.. గుర్తు తెలియని వ్యక్తి కరెంట్ ఫేజ్ తీసివేసి ఆ చీకట్లో గుడిలో నుండి తప్పించుకుని పరారైనాడు. అతని వెంట గౌడ పెద్దలు కొంత దూరం వెళ్లిన అతను వారికి చిక్కకుండా వెళ్ళిపోయాడు. ఆ వెంటనే గౌడ కుల పెద్దలు ఆలయంలోకి వెళ్లి పరిశీలించగా అమ్మవారి మేడలోని పుస్తెలు కనిపించలేదు. దీంతో అపహరణ జరిగిందని తెలుసుకున్నారు. ఆ వెంటనే 100 నెంబర్ కు డయల్ చేసి పిల్లిపల్లె రేణుక ఎల్లమ్మ ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడ్డారు అని సమాచారం అందజేశారు. వెంటనే సంఘటన స్థలానికి కమాన్ పూర్ ఎస్. ఐ కొట్టె ప్రసాద్ తన పోలీసు సిబ్బందితో చేరుకున్నారు. పరిసరాల్లో గాలించగా ఓ వ్యక్తికీ సంబంధించిన ఆధార్ కార్డు తో పాటు సెల్ ఫోన్ లభించినట్లు తెలిసింది. శనివారం గౌడ కుల పెద్దలు రేణుక ఎల్లమ్మ ఆలయంలో చోరీ జరిగిందని కమాన్ పూర్ పోలీసులకు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ మేరకు దొరికిన ఆధార్ కార్డు, సెల్ ఫోన్ అమ్మవారి ఆలయంలో అపహరణకు పాల్పడిన వ్యక్తివేనా.. లేకపోతే మరొక్కరివా..? చోరికి పాల్పడింది ఒక్కరేనా,ఇంకా ఎవరైనా ఉన్నారా..? రేణుక ఎల్లమ్మ ఆలయంలో చోరీ ఘటన పై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టినట్లు తెలిసింది.

# బాలల దినోత్సవ వేడుకలు

ఆకట్టుకున్న సాంస్కృతి కార్యక్రమాలు



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:కరీంనగర్‌లోని బిర్లా ఓపెన్‌మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో శనివారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేడుకలు ఆద్యంతం ఉత్సాహంతో, ఆకర్షణీయంగా, సృజనాత్మకత, ఆనందం, సమాజ స్ఫూర్తిని నింపేలా కార్యక్రమాలు అట్టహాసంగా జరిగాయి. విద్యార్థులు అబ్బాన్ తాలిబ్, కియానా అగర్వాల్ చేసిన స్వాగత ప్రసంగంతో వేడుకలు ప్రారంభించారు. విశిష్ట అతిథి డా.మమతారెడ్డిని పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా సత్కరించారు. బాలుడు, హెడ్ గర్ల్ ఆమెకు పుష్పగుచ్ఛాన్ని అందించారు. యువ విద్యార్థులు సజీవమైన కిండర్ గార్డెన్ డ్యాన్సు ప్రదర్శనలతో అలరించారు. తల్లిదండ్రుల సైతం క్లాసికల్ డ్యాన్స్, ఇన్స్ట్రుమెంటల్ ఫెర్మార్మెన్స్‌లతో తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థులు తమ వెంట్రిలోకిజం షో, మ్యాజిక్ షోతో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు. కార్యక్రమంలో తంబోలా వంటి ఉల్లాసమైన రౌండ్ నిర్వహించారు. తల్లిదండ్రులు చురుకుగా పాల్గొన్నందుకు ప్రశంసా పత్రాల పంపిణీ చేశారు. బృంద పాటల పోటీలో విజేతలకు బహుమతుల పంపిణీ కార్యక్రమం చేశారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు కలిసి ఒక ఆహ్లాదకరమైన వాతావరణంలో గుర్తుండిపోయేలా బాలల దినోత్సవ వేడుకలను జరుపుకున్నట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది.

# ట్రిపుల్ ఐటిని ముట్టడించిన ఎబివిపి కార్యకర్తలు..



ప్రజాపక్షం/ముధోల్ (బాసర):బాసర ట్రిపుల్ ఐటి లో విద్యార్థి ఆత్మహత్య జరిగిన నాటి నుండి వర్సిటి ప్రాంగణం అంతా హైటెన్షన్ వాతావరణంలో ఉంది.ఎప్పుడు ఎవరు వచ్చి నిరసన తెలుపుతారోనని పోలీసులు బాసర లో అడుగడుగున పోలీసులను పహరించారు.శనివారం ఏబీవీపీ నాయకులు ట్రిపుల్ ఐటి గోడ దూకి,వర్సిటీలో ప్రవేశించారు.వర్సిటీలో ప్రవేశించిన విద్యార్థి సంఘం నాయకులను అరెస్ట్ చేసి ఆయా పోలీస్ స్టేషన్ లకు తరలించారు.ఏబీవీపీ నాయకుల నిరసన శాంతి భద్రతలకు భంగం కలుగకుండా ఎక్కడికక్కడే నిరసన చేస్తున్న వారిని కట్టడి చేసి నిత్యం పోలీసులు కాలపలకాస్తున్నారు.జిల్లా ఎస్పీ జానకీ షర్మిల అనునిత్యం ట్రిపుల ఐటి పర్యవేక్షణలోనే ఉన్నారు.వర్సిటీ ప్రాంగణం,చుట్టూ పక్కలే కాకుండా రైల్వే స్టేషన్ తో పాటు ప్రతి చోటా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు.విద్యార్థి ఆత్మహత్యకు గల కారణాలు తెలిసే వరకు తమ నిరసన ఆగదని విద్యార్థి సంఘం నాయకులు హెచ్చరిస్తున్నారు.

# గ్రామాలలో వేగవంతంగా సమగ్ర సర్వే



ప్రజాపక్షం/ రామగిరి : రామగిరి మండలంలో అన్ని గ్రామాలలో ప్రభుత్వం నిర్దేశించిన సమగ్ర సర్వే వేగవంతం అయింది. ప్రభుత్వము కుల గణనా, ఆర్థిక, రాజకీయ ఇతర అంశాలపై సర్వే నిర్వహిస్తుంది. ఈ క్రమంలో రామగిరి మండలంలో 17 గ్రామాలలో సర్వేను 102 మంది ఏనుమ్యూరేటర్లు నిర్వహిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి వారి స్థితిగతులను అడిగి తెలుసుకుంటున్నారు. ఎంపీడీఓ బద్రి శైలజా రాణి, ఎంపీఓ దేవరకొండ ఉమేష్,ఐసీడీఎస్ సూపర వైజర్ లు పల్లె అనిత, పర్కల.శారదా, డిప్యూటీ తహసీల్దార్ రుద్రంబట్ల మానస, మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ఆర్.ఐ లు కే. మహేష్,రెవెల్లి నిహారిక, ఐకేపీ ఏపీఎం గొట్టే స్వరూప రాణి, గ్రిడ్ ఏ.ఈ వాసవి, ఉపాధి ఈ.సీ రాసపల్లి లక్ష్మన్ లు ఆయా గ్రామాలలో సర్వే పనులను పరిశీలిస్తున్నారు.

# రూ. ఐదువేల ఆర్థిక సాయం అందజేత



ప్రజాపక్షం /రామగిరి : ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ 4 పరీక్షల్లో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించిన రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన పందిళ్ళ శ్రీధర్ ను రేండ్ల శారద కుమారస్వామి పటేల్ శాలువాతో పూలమాలతో శనివారం ఘనంగా సన్మానించి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కలవచర్ల గ్రామానికి చెందిన పందిల్ల శ్రీనివాస్ లక్ష్మి కుమారుడైన నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీధర్ ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రమే అయినా కష్టపడి చదివి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించడం పట్ల స్వీట్లు తినిపించి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కుమార స్వామి పటేల్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీధర్ కష్టపడి చదివి జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించడం పట్ల గ్రామానికి చెందిన యువతకు ఆదర్శంగా నిలిచాడని అలాగే మున్ముందు జీవితంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని శ్రీధర్ కుటుంబానికి అండగా ఉంటానని ఈ సందర్భంగా రెండ్ల కుమారస్వామి పటేల్ హామీ ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో రాపెల్లి రాజయ్య, రాపెల్లి మొండయ్య, సింగిల్ విండో డైరెక్టర్ సైన్ల సత్యనారాయణ పటేల్, రాపెల్లి సాయిరెడ్డి, నిమ్మిడి నరేష్, కట్ల సత్యనారాయణ చారి, రాపల్లి లింగయ్య, సదాశివం, సూర్యం యాదవ్, బూడిద సంపత్, వేగోళపు లక్ష్మి , ఉదరి మల్లమ్మ, మేరా రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా దాసరి వెంకటేశ్



**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా దాసరి వెంకటేశ్‌ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకటి రాజ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా దాసరి వెంకటేశ్ మాట్లాడుతూ గజ్వేల్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘ నూతన కార్యవర్గ ఏర్పాటులో భాగంగా కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నుండి కాగజ్ నగర్ పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు దాసరి వెంకటేశ్‌కు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకటి రాజకుమార్ నియామక పత్రం అందించారని తెలిపారు. సంఘ పటిష్టతకు, బలోపేతానికి కృషి చేయాలని, జిల్లా ఎన్నికలను నిర్వహించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకటిరాజకుమార్ తెలిపారని వారు అన్నారు.

## కొనసాగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు

**ప్రజాపక్షం /ఆసిఫాబాద్ :** జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జిల్లా కేంద్ర గ్రంథాలయం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో కొనసాగుతున్నాయి. మూడవ రోజైన శనివారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా పరీక్షల సహాయ సంచాలకులు ఉదయబాబు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని, గ్రంథాలయాలను మంచి స్నేహితులుగా ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ ప్రసాద్, చంద్రశేఖర్, ఉదయ్ కిరణ్, నాయకుడు అమర్ బిన్ హైమద్, లైబ్రేరియన్స్ సదానందం, ప్రవీణా, స్వర్ణలత, సతీదేవి, వెంకటరమణ, స్వీపర్ సలీం, పాఠకులు పాల్గొన్నారు.

## ఎస్‌సి బాలుర హాస్టల్లో బోరుబావి ఏర్పాటు

**ప్రజాపక్షం/నెన్నెల:** గత కొంత కాలంగా నీటి ఎద్దటితో ఇబ్బందులు పడుతున్న మండల కేంద్రంలోని ఎస్‌సి బాలుర వసతి గృహంలో శనివారం బోరు బావిని ఏర్పాటు చేశారు. జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు ఎం రవీందర్, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి రవీందర్ నూతన బోర్వెల్ బావి త్రవ్వకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టల్లో గత కొంతకాలంగా నీటి ఎద్దడితో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే బోరు బావికి మంజూరు ఇచ్చారని, బోరు బావి తవ్వకంతో విద్యార్థుల నీటి సమస్యలు శాశ్వతంగా దూరమయ్యాయని అందుకు కలెక్టర్ కు విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## గణితం, సైన్స్ రంగంలో ఆసక్తి కలిగేలా బోధించాలి



**ప్రజాపక్షం/కాగజ్ నగర్:** విద్యార్థులు గణితం, సైన్స్ రంగంలో ఆసక్తిని కలిగించేల బోదించాలని మండల విద్యాశాఖ అధికారి వాసాల ప్రభాకర్ తెలిపారు. కాగజ్ నగర్‌లోని పురపాలక సంఘ కార్యాలయంలో మొబైల్ సైన్స్ ల్యాబ్ ముగింపు కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి వాసాల ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థిలో తార్కిక ఆలొచనను పెంచడానికి ఈ ప్రయోగశాల ను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్ మాట్లాడుతూ మొబైల్ సైన్స్ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు గణితము, సైన్స్ మూలభావనల పైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపినారు. విద్యార్థులలో మూల భావనలు బోదించునపుడు విద్యర్థులలో తార్కిక ఆలోచన, పరిశీలన శక్తి, శాస్త్రీయ వైఖరులు పెంపొందించేలా కృషి చేయాలని కోరారు. మున్సిపల్ కార్యాలయంలో గత ఆరు రోజులుగా కాగజ్ నగర్ డివిజన్ గణిత, సైన్సు ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొబైల్ సైన్స్ ల్యాబ్ లోని పరికారాలపైన డివిజన్ లోని సైన్స్ ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. రిసోర్స్ పర్సన్స్ గా దుర్గమ్ మోహన్, మహమ్మద్ సాబీర్, మామిడాల తిరుపతయ్య, దెబ్బటి లక్ష్మి , ప్రసన్న, బత్తుల శాంతి కుమార్, దుర్గా ప్రసాద్ లు వ్యవహరించారు.

## ప్రమాదపు అంచున ఆలయం రహదారి



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పెద్ద వాగు సమీపంలో వెలసిన అయ్యప్ప స్వామి ఆలయానికి వెళ్లే దారి ప్రమాదపు అంచున పడింది. దీంతో భక్తులు ఆలయానికి రాకపోకలు చేయడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వాహన చోదకులు ఆలయానికి వెళ్లాలంటే జంకుతున్నారు. ప్రతి ఏడాది కార్తీక మాసంలో భక్తులు అయ్యప్ప మాలను ధరించి అయ్యప్ప స్వామి దర్శనం కోసం ఈ ఆలయానికి వస్తూ ఉంటారు. అదేవిధంగా ఆలయ ఆవరణలో ప్రతిష్టించిన పలు దేవత విగ్రహాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేసుకునేందుకు భారీ సంఖ్యలో వస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో భక్తులు, స్వాములు ఆలయానికి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనున్నారు. బైకులు ఆటోలు, కార్లు, ఇతర వాహనాలు రావడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఎటువంటి ప్రమాదాలు సంభవించక ముందే ఆలయ నిర్వాహకులతో పాటు స్థానికంగా ఉండే ప్రజాప్రతినిధులు స్పందించి భక్తులకు, స్వాములకు ఇబ్బందులు కలగకుండా రోడ్డుకు మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## బడిలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు



**ప్రజాపక్షం/ ఇచ్చోడ :** రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం (ఆర్‌బీ ఎస్‌ఏ) ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రమైన ఇచ్చోడలోని ఉర్దూ మీడియం సెకండరీ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షులు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి నరేశ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఆర్యోగం కోసం పాటు పడుతోందన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించేందుకు వచ్చిన ప్పుడు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సహకరించి, వైద్య పరీక్షలు చేయించుకోవాలనీ ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు చదు వుతో పాటు ఆరోగ్యపు అలవాట్లను అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రోజా, ఇంఛార్జ్ ప్రధానోపాధ్యాయులు ముక్తార్, పీఈటీ నాందేవ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారా మెడికల్ కోర్సులలో అడ్మిషన్లు

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో పారా మెడికల్ కోర్సులలో అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో పారా మెడికల్ కోర్సులైన డిఎంఎల్‌టిలో 30 సీట్లు, డిఎంసిజిలో 30 సీట్లు ఉన్నాయని, ఇంటర్మీడియట్‌లో బిపిసి పూర్తి చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందని, ఎంపిసి గ్రూపుల వారికి అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ లోగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని, 25న ఎంపిక ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని, డిసెంబర్ 2వ తేదీ నుండి తరగతులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ధ్రువపత్రాలు, బోనఫైడ్స్, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, ఫోటో దరఖాస్తు ఫారంతో దరఖాస్తు చేసుకోవాలని, 100 రూపాయల రుసుము చెల్లించాలని తెలిపారు. దరఖాస్తు ఫారం ను ఆన్ లైన్ లో పొందవచ్చని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## విద్యార్థిని శైలజకు మెరుగైన వైద్యం అందించాలి



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** వాంకిడి మండలం ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారంతో అస్వస్థతకు గురైన విద్యార్థిని శైలజకు ప్రభుత్వమే మెరుగైన వైద్యం అందించాలని మాలీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లెండుగురె శ్యామ్‌రావు అన్నారు. హైదరాబాద్‌లోని నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజను శనివారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫుట్ పాయిజన్‌కు కారకులైన వారిపై అధికారులు, ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని అన్నారు. విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం స్పందించి విద్యార్థిని శైజలకు మెరుగైన వైద్యం అందించాలని లేని యెడల భవిష్యత్తులో జరిగే పరిణామాలకు అధికారులు, ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు.

## జర్నలిస్టులపై దాడులు నిర్బంధాలను అరికట్టాలి

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** రోజురోజుకు జర్నలిస్టులపై దాడులు నిర్బంధాలు పెరిగిపోతున్నాయని, జర్నలిస్టులపై దాడులు నిర్బంధనాలను అరికట్టేందుకు వెంటనే జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టియూడబ్ల్యూజె (ఐజెయు)) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ డిమాండ్ చేశారు. జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా శనివారం టియుడబ్ల్యూజె కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జర్నలిస్టు రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, సంఘ నాయకులు హరికృష్ణ, సురేష్ చారి, శ్రీధర్, వారణాసి శ్రీనివాస్, రాధాకృష్ణ చారి, మిలిన్ కుమార్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

**జర్నలిస్టులకు సన్మానం...**

జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ నాయకులు సయ్యద్ నిసార్ , ఎండి అహ్మద్ ఆధ్వర్యంలో టియూడబ్ల్యూజె (ఐజెయూ)జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, రిపోర్టర్ రాధాకృష్ణ చారిలకు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు జాకీర్ హుస్సేన్, సుధాకర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరకులు అందజేత

**ప్రజాపక్షం/సిర్పూర్ టి:** ప్రజా సమస్యలను వెలికి తీయడంతో పాటు ప్రజల ఆపదలో తోడు ఉండటమే పాత్రికేయుల లక్ష్యం అని సిర్పూర్ టి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రిజ్వాన్ ఉల్లా ఖాన్ తెలిపారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండలంలో శనివారం రోజున జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా మేదర్ వాడ లోని శనిగరపు పోసక్క మూడు రోజుల క్రితం మృతి చెందడంతో ఆమె కుమారులైన వెంకటేశ్, మల్లేశ్ లకు క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరకులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి కృష్ణ ప్రచారా కార్యదర్శి నిరటి శ్రీధర్, ముఖ్య సలహాదారుడు శంకర్, తులసి దాసు, శ్రీకాంత్ సాయి, కబీర్ రవీందర్, హరి సంతోష్, జడే అనిల్ తదితరులు పాలుగోన్నారు.

## కుట్టు మిషన్ అందజేత

**ప్రజాపక్షం/నస్పూర్:** నస్పూర్ మున్సిపాలిటీ లోని ఆర్‌కె 5 కాలనీ జామే మసీదులో నిరుపేద ముస్లింకు శనివారం కుట్టు మిషన్ అందజేశారు. బీహార్ రాష్ట్రానికి చెందిన ఆఫీస్ అతార్ గత 20 సంవత్సరాల క్రితం బ్రతుకుదెరువు కోసం నస్పూర్ కు వచ్చాడు. ఇక్కడే టైలరింగ్ నేర్చుకుని చిన్న షాపు పెట్టుకొని టైలర్ పనులు చేస్తూ స్థిరపడ్డాడు. సిసిసి నస్పూర్ లోని ఇతని షాపులో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించి కుట్టు మిషన్, బట్టలు కాలిపోయాయి. ఈ ప్రమాదం వల్ల జరిగిన నష్టాన్ని జామే మసీదు కమిటీ సభ్యులకు తెలియజేయగా మానవతాదృక్పథంతో జామే మజీద్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ మౌలానా ఆధ్వర్యంలో విరాళాలు సేకరించి బాధితుడు ఆఫీజ్ అతార్ కు రూ.25 వేల విలువ గల కుట్టు మిషన్‌ను కొనుగోలు చేసి మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం ఆయనకు మిషన్‌ను అందజేశారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**ప్రజాపక్షం/సిర్పూర్ టి:** ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని ఎంపిడిఓ సత్యనారాయణ అన్నారు. శనివారం రోజున కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండలలోని లోనవెల్లి, పారిగాం గ్రామలలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ సర్వే సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించాలని, నిర్ణీత నమూనాలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని తప్పనిసరిగా పూరించాలని తెలిపారు.

సర్వే చేపట్టే ముందు రోజు సంబంధిత ఇండ్ల యజమానులకు ముందస్తు సమాచారం అందించి అవసరమైన పత్రాలతో సిద్ధంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సర్వే సిబ్బంది వివరాల సేకరణలో ఎలాంటి పొరపాట్లు చేయకూడదని, వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో మార్కెట్ కమిటీ చైర్మన్

**ప్రజాపక్షం/బైంసా** :మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా పార్టీ రాష్ట్ర నాయకత్వం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ మధ్యలో సత్తు మల్లేష్ ఆదేశాల మేరకు నాందేడ్ జిల్లా భోకర్ తాలూకాలో ఇంటింటా తిరిగి కాంగ్రెస్ పార్టీ యొక్క ఐదు గ్యారంటీలను వివరించి చెప్పడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తేనే రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని,నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన జరుగుతుందని వారు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఫరూక్ హమ త్,మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జా విద్ ఖాన్,కుబేర్ మండల అధ్యక్షుడు జయరాం రాథోడ్,ఎన్,ఎస్.యు.ఐ మాజీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంజాద్ శైక్,అహ్మద్ ఖాన్,ఎస్‌సి సెల్ కుబిర్ మండల అధ్యక్షుడు వెన్నెల సతీష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయినాథ్ పటేల్,రామ్మాథ్ నాయక్ నాయకులు కార్యకర్తులు పాల్గొన్నారు

## ఆకట్టుకున్న కుస్తీ పోటీలు..



**ప్రజాపక్షం/తానూర్:**మండల కేంద్రంలో గత వారం రోజులుగా కొనసాగుతున్నకార్తీక మాస ఉత్సవాలు ముగిసాయి.శనివారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జెపిఎస్‌ఎస్ స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించిన కుస్తిపోటిలు,నిర్వహించారు.ఈ కుస్తిపోటిల్లో తెలంగాణ,మహారాష్ట్ర,కర్ణాటక,మల్లయోదులు పాల్గొన్నారు.శుక్రవారం కార్తిక మాసం పురస్కరించుకొని రాత్రి రథోత్సవం గ్రామ విదుల గుండా వైభవపేతంగా నిర్వహించారు పెద్ద ఎత్తున అన్నదాన ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ కుస్తి పోటీల్లో గెలుపొందిన ప్రథమ బహూమతి 11,111 రూ తో పాటు వెండి కడియం ద్వితీయ బహుమతి 8851 రూపాలు బహుమతిలనుఆలయ కమిటీ,గ్రామ కమిటీ వారు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పంగి పండరి,ఉపాధ్యక్షుడు ధర్మోడ్ రాములు,మాజీ సర్పంచ్లు తాడేవార్ విట్టల్,జాదవ్ మాధవ్ రావ్ పటేల్,ఆలయ కమిటీ కార్యదర్శి గోవింద్ పటేల్,హెచ్ పుండ్లిక్,గ్రామ పెద్దలు శివాజీరావ్ పటేల్,మాజీ ఉప సర్పంచ్ షొన్వాజ్ ఖాన్,నాయుమ్,గంగాధర్,హెచ్ విట్టల్ సోంనాథ్,పంచాయతీ కార్యదర్శి జాదవ్ జాలం సింగ్,సుభాష్ పోలీస్ సిబ్బంది ఎస్ఐ రమేష్,ఏఎస్ఐ భాను,ఉత్తమ్,అమర్నాథ్ పోలీస్ సిబ్బంది,గ్రామస్తులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్ -3 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఈ నెల 17,18వ తేదీలలో జరుగునున్న గ్రూప్3 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.17న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాన్నం 12.30 గంటల వరకు మొదటి సెషన్,మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండ్ సెషన్ పరీక్షలు జరుగుతాయని ,ఆ మరుసటి రోజైన 18వ తేదీన ఉదయం సెషన్ లో పరీక్ష ఉంటుందని వివరించారు.జిల్లాలో మొత్తం 8124 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు.అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా మొత్తం 24 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు.కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా కేంద్రాలలో ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించామని,సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు అనుక్షణం నిశిత పర్యవేక్షణ జరుపుతామని,సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరుగుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు.బయో మెట్రిక్ విధానం ద్వారా వేలిముద్రల సేకరణ ప్రక్రియ చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.టీజీఎస్ ఆర్టీసీ ద్వారా ఆయా రూట్లలో పరీక్ష సమయానికి చేరుకునే విధంగా బస్సులను నడపడం జరుగుతుందని తెలిపారు.ఉదయం పరీక్షకు సంబంధించి 9.30 గంటల వరకే పరీక్షా కేంద్రంలోనికి వెళ్లేందుకు అనుమతించడం జరుగుతుందని,అనంతరం గేట్లు మూసివేస్తారని,మధ్యాహ్నం పరీక్షకు సంబంధించి 2.30 తరువాత ఎవరినీ లోనికి అనుమతించడం జరగదని స్పష్టం చేశారు.పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్,పుస్తకాలు,ఎలక్ట్రానిక్ ఉపకరణాలు తీసుకువెళ్లేందుకు అనుమతి లేదని,ఈ మేరకు ప్రతి కేంద్రం వద్ద క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని ఆదేశించామన్నారు.పరీక్షా సమయం ప్రారంభం నుండి ముగిసేంత వరకు పరీక్ష కేంద్రం నుండి అభ్యర్థులతో పాటు ఇన్విజిలేటర్లు కూడా బయటకు వెళ్లకూడదని తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలను ప్రశాంత వాతావరణంలో,పారదర్శకంగా,సజావుగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు.

## అరెస్టు చేయడం అన్యాయం..

### కార్యకర్తలను విడిపించిన ఎమ్మెల్యే రామారావు పటేల్..



**ప్రజాపక్షం/బైంసా** :ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలిపితే అరెస్ట్ చేయించడం ఏంటి ఇటీవల బాసర త్రిబుల్ ఐటీ ముందు ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన చేపడితే అక్కడి సెక్యూరిటీ ఏబీవీపీ కార్యకర్త సాయినాథ్ పై లాఠి ఛార్జ్ చేసి తీవ్రంగా గాయపరిచిన విషయంతెలిసిందే.త్రిబుల్ ఐటీ ముట్టడికి ఏబీవీపీ పిలుపును ఇవ్వడంతో పోలీసులు ఉదయం నుంచి ఎక్కడికెక్కడ కార్యకర్తలను అరెస్టు చేశారు.హైదరాబాద్ నిజామాబాద్,పలు ప్రాంతాల నుండి ఏబీవీపీ కార్యకర్తల రాగా,బాసరలో వారిని అరెస్టు చేసి,ముధోల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఏబీవీపీ కార్యకర్తలతో మాట్లాడారు.అనంతరం ఎ.ఎస్.పి అవినాష్ కుమార్ తో మాట్లాడి వారిని విడిపించారు.బాసర రైల్వే స్టేషన్ కు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయించి,ఏబీవీపీ కార్యకర్తలను పంపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం బద్దంగా నిరసనలు తెలుపుతుంటే అరెస్టులు చేయడం సమంజసం కాదన్నారు.త్రిబుల్ ఐటీ లో సమస్యల రాజ్యమేలుతుంటే,పట్టించుకోవాల్సింది పోయి ఆందోళన చేస్తున్న వారిని అదుపులో తీసుకోవడం ఏంటన్నారు.ఇకనైనా త్రిబుల్ ఐటీ లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు.ఏబీవీపీ కార్యకర్తలకు బిజెపి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు.

## పేద ప్రజల పక్షానే మోదీ



**ప్రజాపక్షం/బైంసా:**ప్రధాన మంత్రి మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత పదేళ్ల లో చేసిన అభివృద్ధి కాదు..వచ్చే ఐదేళ్ల అభివృద్ధి చూడాలని మహారాష్ట్ర ప్రజలకు ఎపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కోరారు.శనివారం నిర్మల్‌జిల్లా కుబీర్ మండల సరిహద్దు మహారాష్ట్రలోని భోకర్ తాలూకా పాలజ్ లో బిజెపి ఎమ్మెల్యే,ఎంపి అభ్యర్థులకు మద్దతుగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు.ముందుగా ప్రసిద్ధ కర్ర సత్య గణపతిని దర్శించుకున్నారు.గణనాధుడికి మహా హారతి ఇచ్చారు.ఆ తర్వాత ఆలయానికి పక్కనే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ ప్రసంగించారు.తెలంగాణ అంటే తనకు ఎంతో ఇష్టమని..బండి వెనుక బండి కట్టి పదహారు బండ్లు కట్టి పాట పడుతూ.తెలంగాణ వాసులతో పాటు మహారాష్ట్ర వాసులను ఎంతో ఉత్తేజ పరిచారు.2028 నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ మరింత పటిష్టం చేసేందుకు మోడీ ఎంతో కృషి చేస్తున్నారని సూచించారు.ఎన్నో ఏళ్లుగా నిర్మాణం కానీ అయోధ్య మందిరం మోదీ కృషి తో జరిగిందన్నారు.మహారాష్ట్రలో బిజెపి కో అధికారం ఇస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు.తాను ఓట్లు ఆడిగేందుకు రాలేదని,మరాఠా ప్రజలు తనకు ఎంతో ఇష్టమని..శివాజీ పుట్టిన నెలకు వచ్చానని చెప్పారు.కాగా..పాలజ్ బహిరంగా సభలో నిర్మల్,నిజామాబాద్ జిల్లా ప్రజలను,అభిమానులను పవన్ ఎంతో ఉతేజ పర్చడంతో వారి ఆనందంలో సంతోషం వ్యక్తమైంది.

## ధాన్యాన్ని రైతులు ఎక్కడ అమ్ముకున్నా, బోనస్ ఇవ్వాలి..

### సిపిఐ .జిల్లా కార్యదర్శి ఎస్.విలాస్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విధంగా రైతులు ధాన్యం ఎక్కడ అమ్ముకున్నా క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని మాటను నిలబెట్టుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.విలాస్ అన్నారు.నిర్మల్ జిల్లా సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ఎన్నికల సమయంలో రైతు కుటుంబాల ఓట్ల కోసం,ఏదైతే హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చారో,అధికారం లోకి వచ్చిన తర్వాత రైతులకు న్యాయం చేయవలసినది పోయి ఏవో కుంటి సాకులు చెప్పి తప్పించుకొని రైతులను మోసం చేయడం తగదని ఆయన అన్నారు.సన్నరకం వడ్ల ధరలు గత వానాకాలం క్వింటా 2800 రూపాయలకు కొనుగోలు చేస్తే,ఈ వానాకాలం రోజు,రోజుకు తగ్గుతూ,2200 నుండి 2300 రూపాయలు కనీస మద్దత్తు ధర లేకుండా మిల్లర్లు కొంటుంటే,వడ్ల నుండి వచ్చే బియ్యం రేట్లు మాత్రం ఏ మాత్రం తగ్గక పోగా రోజు,రోజుకు పెరుగుతున్నాయని,ఇదెలా జరుగుతుందని ఇదంతా ప్రభుత్వ పెద్దలకు తెలియదా అని ఆయన ప్రశ్నించారు.వ్యాపారస్తులు,మిల్లర్లు,మధ్య దళారీలు కలిసి రైతులను ఈ విధంగా దోపిడీ చేస్తుంటే,ప్రభుత్వం వారిపై ఏ మాత్రం చర్యలు తీసుకోవటం లేదని,చర్యలు తీసుకోక పోగా తాను ఇస్తానన్న 500 రూపాయల బోనస్ కూడా ఇవ్వకుండా రైతులను అన్యాయం చేయటం ప్రభుత్వానికి తగదని,సాకులు చెప్పకుండా రైతులు పండించిన ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇచ్చి ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## అనారోగ్య బాధితులకు మంత్రి శ్రీధర్ బాబు భరోసా

### - రెండు లక్షల 50 వేల ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**ప్రజాపక్షం/ముత్తారం:**అనారోగ్య బాధితులకు మంత్రి శ్రీధర్ బాబు ఎల్ వో సి లు మంజూరు చేస్తూ అనారోగ్య బాధితులకు భరోసా కల్పిస్తున్న రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన సొల్లు సాత్విక్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించగా వైద్య సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2 లక్షల 50వేల ఎల్ ఓ సి చెక్కును మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు శనివారం వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది.రెండు లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## బోల్తా పడిన అంబులెన్స్.. డ్రైవర్‌కు గాయాలు

**ప్రజాపక్షం/ఎడపల్లి:**అతివేగంగా వెళ్తూ మూల మలుపు వద్ద ఓ అంబులెన్స్ బోల్తా కొట్టిన ఘటన నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. బోధన్ కు చెందిన టీఎస్ 21 టీ 4957నంబర్ గల ఓ ప్రైవేట్ ఓమిని అంబులెన్స్ పేషెంట్ లను ఎక్కించుకొని నిజామాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వదిలి పెట్టింది. తిరుగు ప్రయాణంలో బోధన్‌కు అతివేగంగా వెళ్తుండగా మార్గమధ్యలో ఎమ్మెస్సీ ఫారం గ్రామంలో మూల మలుపు వద్ద ఒక్కసారిగా బోల్తా కొట్టి వెల్లకిలా పడింది. ఈ ఘటనలో డ్రైవర్ అరుణ్ కు స్వల్ప గాయాలు కాగా అతనిని ఆస్పత్రికి తరలించారు. అయితే ఈ ప్రమాద సమయంలో అంబులెన్స్‌లో పేషెంట్లు ఎవరూ లేకపోవడంతో పాటు రోడ్డుపై ఎవరూ రోడ్డుపై జ నాలు లేక పెద్ద ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నా రు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేయాలి

**ప్రజాపక్షం /పెంచికల్ పేట్:**ధాన్యం కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేయాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శనివారం మండలంలోని చెడ్వాయి, పెంచికల్ పేట్ క్లస్టర్ లను, కెజిబివి పాఠశాలను ఆకస్మికంగా తనఖీ నిర్వహించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారంగా భోజనం వడ్డించాలని, వంటలను పరిశీలించి నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వేను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్ల , డిసిఎఒ మహిమూద్ అలీ, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ కొమురయ్య, మనోహర్, ఎఒ మనీషా, ఎఇఒలు శివ, శ్రీవిధ్య, శ్రీధర్, డిఆర్‌డిఒ ఎపిడి రామకృష్ణ, సీనియర్ ఇన్స్‌పెక్టర్ నవీన్, పిఎసిఎస్ సెక్రటరీ సత్యనారాయణ గౌడ్, సెంటర్ ఇంచార్జిలు, రైతులు పాల్గొన్నారు

## లోక కల్యాణార్థం పాదయాత్ర

### శ్రీ బాలయోగి పిట్ల కృష్ణ మహారాజ్

**ప్రజాపక్షం/ఎడపల్లి:**కార్తీక మాసం పురస్కరించుకొని లోక కల్యాణార్థం మల్లారం శ్రీ లింగేశ్వర స్వామి ఆలయం నుంచి కం దకుర్తి త్రివేణి సంగమం వరకు పాదయా త్ర చేయడం జరుగుతుందని బాలయోగి పిట్ల కృష్ణ మహారాజ్ అన్నారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో బాలయోగి పిట్ల కృష్ణ మహారాజ్ కు గ్రా మస్థులు పెద్ద ఎత్తున మంగళహారాతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ.. కార్తీక పౌ ర్ణమి సందర్భంగా పవిత్ర గోదావరి స్నానమాచరించి గంగా హారతి కార్యక్రమానికి మల్లారం లింగేశ్వర గు ట్ట నుంచి ప్రాతఃకాల సమయంలో బయలుదేరి కందకుర్తి త్రివేణి సంగమం వద్దకు పాదయాత్రగా వెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు. మల్లారం నుంచి కుర్నాపల్లి మంగళ్పాహాడ్ గ్రామా ల మీదుగా కొనసాగిన పాదయాత్రలో భక్తులు వారి భక్తి పాటలతో స్వామి వారిని పరవశింపచేశారు. వచ్చిన భక్తుల సౌకర్యార్థం గ్రామస్థులు అల్పాహారం, పాలు, పండ్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ఆయన వెంట అశోక్ గౌడ్, అరవింద్ గౌడ్, గంగాధర్,ప్రసాద్,అబ్బారెడ్డి, మహిళలు,భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

